నేటి నుంచి ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలు

కీలక తీర్మాణాలు ఆమోదంపై చర్చ

విశాలాంధ్ర - గాజువాక: విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, ఉక్కునగరంలోని గురజాడ కళా క్షేత్రంలో ఆదివారం నుండి మంగళవారం వరకు 3 రోజుల పాటు ఏఐటీయూసీ సమితి సమావేశాలు జరగనున్నాయి. సమితి సమావేశాలు ముగింపు రోజైన మంగళవారం విశాఖ నగరం లోని సరస్వతీ పార్కు నుండి కార్మిక ప్రదర్శన, అనంతరం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే జాతీయ సమితి సమావేశాలకు దేశ వ్యాప్తంగా 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. ఈ సమావేశాలలో ఏ. ఐ.టి. యూ. సి. జాతీయ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ రమేంద్ర కుమార్, కామ్రేడ్ అమర్జీత్ కౌర్‌తోపాటు జాతీయ సమితి ఆఫీస్ బేరర్స్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ మూడు రోజుల సమావేశాలలో దేశవ్యాప్తంగా కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు వారి హక్కుల కోసం మరియు ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ లాంటి పలు తీర్మానాలను ప్రవేశపెట్టి వాటిపై చర్చ జరిగిన అనంతరం ఆమోదిస్తారని ఏ.ఐ.టీ.యూ.సి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు, అధ్యక్షులు అర్.రవీంద్రనాథ్, జాతీయ ఉపాధ్యక్షులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్. రావు, జాతీయ సమితి సభ్యులు జె.రామకృష్ణ తెలిపారు.

ఉక్కు నగరం ముస్తాబు : ఉక్కు నగరం లో జరుగుతున్న ఏ.ఐ.టీ.యూ.సి జాతీయ సమితి సమావేశాలు సందర్భంగా ఉక్కు నగరంలోని పలు కూడళ్లలో ఏ.ఐ.టి. యూ.సి జెండాలు, తోరణాలతో అందంగా అలంకరించారు. దేశంలో కార్మిక రంగ సంక్షోభం ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏఐటియుసి జాతీయ సమావేశాల దిసానిర్దేశం ఎలా ఉండబోతుంది అన్నది కార్మిక వర్గాల్లో చర్చ రేగుతుంది. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం అంశంపై ప్రధానమైన చర్చ రేగే అవకాశం ఉంది. సమావేశాల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆలోచ నలకు వ్యతిరేకంగా ఈ సమావేశాలు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారన్నది కీలకంగా మారుతుంది.

ధరలపై నేటి నుంచి సీపీఐ పోరు

విశాలాంధ్ర - విశాఖ: పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండు చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు దేశం వ్యాప్త ఆందోళనలకు సీపీఐ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో గోడ పత్రికలను సిపిఐ విశాఖ జిల్లా సమితి అల్లిపురం కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్న నేపథ్యంలో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలే ఈ ధరల పెరుగుదలకు కారణమని విమర్శించారు. ఎప్పటికప్పుడు సమీక్ష చేసి ధరల భారాలను తగ్గించాల్సిన పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో పేదలపై ధరల భారం పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజల పక్షాన నిలుస్తూ ధరల భారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమాలకు సిద్దమైనట్టు తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు ధరలను తగ్గించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, ఇంధన ధరల్ని తగ్గించాలని, అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండు చేస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ రెహమాన్, పి.చంద్రశేఖర్, సిఎన్ క్షేత్రపాల్, నాయకులు జెడి నాయుడు, ఎన్ నాగభూషణం, ఎ.దేముడమ్మ, బి పుష్పలత, జి.కాసులరెడ్డి, సీహెచ్ కాసుబాబు, బి.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తీరుమారని విశాఖ విమ్స్

నర్సులు నిర్లక్ష్యంతో విషమంగా ఇద్దరు రోగుల పరిస్థితి తగ్గిపోతున్న ఇన్ పేషెంట్ల సంఖ్య

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఉత్తరాంధ్రలోని పేద, మధ్య తరగతి ప్రజలకు కింగ్ జార్జ్ ఆసుపత్రి తర్వాత అంతటి ఆరోగ్య ప్రదాయినిగా నిలుస్తుందనుకొని ఎన్నో ఆశలు పెట్టుకున్న విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) తన ప్రతిష్టను రోజురోజుకీ దిగజార్చుకుంటూ సాధారణ హెల్త్ సెంటర్ స్థాయి కన్నా ఆరోగ్య సేవలు విషయంలో కుంచించుకుపోతుంది. గతంలో ఎన్నో ఆరోపణలు మూటగట్టుకున్న విమ్స్, తాజాగా డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్సుల నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు రోగులు పరిస్థితి విషమంగా మారడానికి కారణమైంది. వివరాల్లోకి వెళితే న్యూరో సర్జరీ విభాగంలో ఇద్దరు రోగులకు ఇటీవల సర్జరీ చేశారు. సాధారణంగా న్యూరో సర్జరీ పేషెంట్స్‌ను అత్యంత జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుంది. ఆ రోగుల వైటల్స్ (బిపి, పల్స్, ఆక్సిజన్ లెవెల్స్) ప్రతి గంటకు చూడాలని న్యూరో విభాగ వైద్యులు సంబంధిత స్టాఫ్ నర్సులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ న్యూరో సర్జరీ విభాగంలో ఉన్న ఆ ఇద్దరు రోగులకు వైటల్స్ పరిశీలించ కపోవడంతో తెల్లారేసరికి ఆ రోగులు పరిస్థితి విషమంగా మారింది. విషయం తెలుసుకున్న వైద్యులు వారిని కాపాడేందుకు సతవిధాలా ప్రయత్ని స్తున్నారు. వాస్తవంగా న్యూరో విభాగంలో ఉన్న ఇద్దరు రోగులకు సేవలం దించేందుకు గాను నలుగురు స్టాఫ్ నర్సులు విధులు నిర్వర్తిస్తున్నారు. అయినప్పటికీ రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్సులు అర్ధరాత్రి రెండు గంటల తరువాత రోగులను విడిచిపెట్టి నిద్రపోయారని, వారు వైటల్స్‌ను చూడలేదని, దీంతో ఉదయానికి వారి పరిస్థితి విషమంగా మారిందని, దీనికి కారణం అక్కడున్న నర్సుల నిర్లక్ష్యమేనని ఆ రోగుల బంధువులు ఆరోపి స్తున్నారు. విమ్స్‌లో ఈ తరహా నిర్లక్ష్య ఘటనలు గతంలో కూడా చోటు చేసుకున్నాయని పలువురు రోగులు చెబుతున్నారు. కొంతమంది స్టాఫ్ నర్సుల విధులు నిర్లక్ష్యం కారణంగా రోగుల ఆరోగ్యం విషమంగా మారు తుందని అంటున్నారు. విమ్స్ ఆసుపత్రి 650 పడకల సామర్థ్యం ఉన్నప్పటికీ, 450 పడకలకి అనుమతులున్నాయి. దీనికిగాను 212 మంది స్టాఫ్ నర్సులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి సహాయకులుగా ఎఫ్ఎన్ఓ, ఎమ్ఎన్ఓ లు మరో 180 మంది వరకు ఉన్నారు. ఇక్కడ రోగుల సంఖ్య కూడా అంతంత మాత్రమే ఎప్పుడూ 150 మందికి మించి ఉండరు. దేశంలోనే ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేని విధంగా అతి తక్కువ మంది రోగులకు అతి ఎక్కువ మంది స్టాఫ్ నర్స్ లో ఉన్న ఏకైక ఆసుపత్రి గా విమ్స్ ను చెప్పవచ్చు. అటువంటి విమ్స్ ఆస్పత్రిలో ఉన్న అతి తక్కువ మంది రోగులు కూడా సరైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో రోగుల సంఖ్య నానాటికి తగ్గిపోతుంది. చిత్రంగా తాజా ఘటనకి సంబంధించి ఇద్దరు రోగుల్లో ఒకరు అక్కడ పని చేస్తున్న ఒక స్టాఫ్ నర్స్‌కి బంధువు కావడం విశేషం.

గతంలో కూడా అనేక ఆరోపణలు

గతంలో కూడా ఇదే తరహాలో అనేక నిర్లక్ష్య ఘటనలు చోటు చేసుకున్నాయి. విమ్స్ ఆస్పత్రిలో రోగులకు గతంలో ఒక బ్లడ్ గ్రూపు బదులు మరొక బ్లడ్ గ్రూపుకు ఎక్కించటం, రోగులను వార్డులో విడిచిపెట్టి సిబ్బంది ప్రత్యేక గదుల్లో నిద్రించడం, ఒక ఇంజక్షన్ బదులు మరొక ఇంజక్షన్ ఇవ్వటం, మరణించిన రోగి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినప్పటికీ, ఆ రోగి కి రెండు రోజులు పాటు వైద్యం అందిస్తున్నట్లు కేసు షీట్స్ లో నమోదు చేయటం, ఎంఎన్ఓ ఎఫ్ఎంవోలు చేత వైద్యం ఇప్పించటం వంటి

చాలా సంఘటనలు జరిగాయి. కేవలం 10 మంది స్టాఫ్ నర్సుల నిర్లక్ష్యంతో మొత్తం ఆసుపత్రికి చెడ్డపేరు వస్తుందని పలువురు రోగులు, వారి బంధువులు, ఆసుపత్రి సిబ్బంది కూడా బాహటంగానే వ్యాఖ్యానిస్తున్నారు.

ఉన్నతాధికారుల మెతక వైఖరే కారణం

రోగులు పట్ల, వైద్యం పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నా కొంతమంది స్టాఫ్ విషయంలో ఉన్నతాధికారులు మెతక వైఖరి చూపించటం వలనే ఇలా ప్రతిసారి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. కేవలం ఒక వర్గానికి చెందిన స్టాఫ్ నర్సులు ఎన్ని తప్పులు చేసినా, విధుల్లో ఎంత నిర్లక్ష్యం వహించిన.. వారి మీద ఉన్నత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవడం లేదని తద్వారా ఆసుపత్రి పరువు పోతుందని మిగిలిన నర్సులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఏ చిన్న తప్పు చేసిన ఉన్నతాధికారులు కఠినంగా శిక్షిస్తారని కానీ ఆసుపత్రు పరువు పోయే విధంగా విధులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఇటువంటి వారి మీద మాత్రం కఠిన చర్యలు తీసుకోవడంలో ఉన్నత అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని అంటున్నారు. తాజాగా జరిగిన ఈ ఘటనతో పాటు గతంలో ఈ తరహాలో చోటుచేసుకున్న సంఘటనలు అన్నింటిపై పూర్తిస్థాయిలో విచా రణ జరిపి విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన వారిని కఠినంగా శిక్షిం చాలని రోగులు, వారి బంధువులుతో పాటు పలువురు ఆసుపత్రి సిబ్బంది కూడా కోరుతున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

ప్రజలకు మెరుగైన రక్షిత మంచినీరు సరఫరా రోడ్ల నిర్మాణానికి చర్యలు జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విస్తారంగా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ తెలియజేశారు. శనివారం జీవీఎంసీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా అంటు వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. పారిశుధ్య నిర్వహణలో మెరుగైన సేవలు అందిస్తున్నామని వాటిని మరింత మెరుగుపరుస్తామన్నారు. వర్షాకాలం కారణంగా కాలువలు, గెడ్డలు ఆధునీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. విశాఖ నగర ప్రజలందరికీ మెరుగైన రక్షిత మంచినీరు సరఫరా కోసం నిత్యం నీటి పరీక్షలు నిర్వహించి త్రాగునీటి సరఫరా అందిస్తున్నమన్నారు. జీవీఎంసీ పరిధిలో 250 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తా మన్నారు. వీధి దీపాల నిర్వహణ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్న మన్నారు. టౌన్ ప్లానింగ్‌లో ఫిర్యాదుల నివారణకు కృషి చేస్తామని సకాలంలో ప్లాన్లు మంజూరుకు నూతన ఆన్లైన్ విధానాన్ని అనుసరిస్తామన్నారు. ఏడాదికి 5700 భవనాలకు అనుమతులు కోసం దరఖాస్తులు వస్తున్నాయన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న టాస్క్ ఫోర్స్ ద్వారా విశాఖలో కూడా అనధికార నిర్మాణాల నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. జీవీఎంసీలు ఆదాయాన్ని పెంచుకునేందుకు పదివేల ఇళ్లకు పన్నులు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. జీవీఎంసీలు అనేక ప్రాజెక్టులు పీపీపీ పద్ధతిలో చేపట్టేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని త్వరలో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి పనులు చేపడతామని కమిషనర్ స్పష్టం చేశారు. వీధి కుక్కలని నియం త్రణకు ఆపరేషన్ల ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా విశాఖలో స్వచ్ఛత పెంచేందుకు, పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఆగస్టు వరకు నెలాఖరు వరకు 150 మలేరియా కేసులు, 348 డెంగ్యూ కేసులు నమోద యాయని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామన్నారు. 59 గార్బేజ్ డమ్స్ గుర్తించి వాటిని పూర్తిగా పరిశుభ్రం చేస్తున్నామన్నారు.

శ్రావణ్ షిప్పింగ్‌లో విషవాయువు లీకు

ఎమ్మెల్యేతో కలిసి బాధితులను పరామర్శించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: శ్రావణ్ షిప్పింగ్ కంపెనీలో యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి శ్రావణ్ షిప్పింగ్స్ కంపెనీలో విషవాయువు లీకు కావడంతో అస్వస్థతకు గురైన బాధితులు కోలుకుంటున్నారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐదుగురు బాధితులను స్థానిక ఎమ్మెల్యే గణబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ శనివారం ఉదయం పరామర్శించారు. వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. ఒక్కొక్కరితో మాట్లాడారు. మేమంతా అండగా నిలుస్తామని ధైర్యంగా ఉండాలని వారిలో మనధైర్యం కల్పించారు. అన్ని విధాలుగా సహకారం అందిస్తామని, మెరుగైన వైద్య సేవలు అందిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా స్పందించిన జిల్లా కలెక్టర్ శుక్రవారం రాత్రి శ్రావణ్ షిప్పింగ్స్ కంపెనీలో కంటైనర్ నుంచి ఎసిటానిలైడ్ బ్యాగ్స్ ను కంటైనర్ నుంచి లారీలోకి అన్‌లోడ్ చేసే క్రమంలో ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో ములగాడ మండలం యెంద్రువానిపాలెంకు చెందిన గండ్రెడ్డి లత, గోతిరెడ్డి దేముడు నాయుడు, బొబ్బిలి లక్ష్మి, కుంచుమాంబ కాలనీకి చెందిన గుణుపూరు రాము, గాజువాక మండలం షీలానగర్‌కు చెందిన పోతల కుమారి ఎసిటానిలైడ్ అనే వాయువును పీల్చటం వల్ల అస్వస్థతకు గురయ్యారని వివరించారు. వారందరినీ తొలుత గాజువాకలోని సింహగిరి ఆసుపత్రికి హుటాహుటీన తరలించి ప్రాథమిక చికిత్స అందించామని చెప్పారు. వారిలో దేముడు నాయుడు పరిస్థితి కొంచెం ఇబ్బందిగా ఉండటంతో రాత్రి 2.00 గంటల సమయంలో అందరినీ షీలానగర్ లోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. ఐదుగురిలో నలుగురి పరిస్థితి శనివారం మధ్యాహ్నం నాటికి బాగా మెరుగుపడిందని, దేముడు నాయుడు పరిస్థితి మెరుగుపడాల్సి ఉందని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో, డీఎంహెచ్వో, డీసీహెచ్ఎస్, స్థానిక తహశీల్దార్ ఇతర అధికారులు రాత్రి నుంచి అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షించారు. తగిన విధంగా సహాయ సహకారాలు అందజేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా వివరించారు.

ఆర్థిక క్రమశిక్షణ దిశగా రాష్ట్రం 1వ తేదీనే పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు..

విశాలాంధ్ర - సాగర్ నగర్: ఎన్నికల హామీలను నూరు శాతం అమలు చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. ఎండాడలో శనివారం పెన్షన్ల పంపిణి చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1వ తేదీ సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు ఇచ్చే సత్సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. గడిచిన రెండున్నర నెలల్లో ఆర్థిక క్రమశిక్షణ దిశగా పయనిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాలను సమయానికి అందజేయడం సహా 1వ తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో పాటు రూ.13 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై మండిపడ్డారు. విద్యా వ్యవస్థను పటిష్ఠం చేసే దిశగా మంత్రి నారా లోకేష్ సుదీర్ఘ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారని గంటా చెప్పారు. భీమిలిలోని చంద్రంపాలెం, కస్తూరిబా స్కూళ్ల అభివృద్ధికి ఆదేశించారని ఆయన తెలిపారు. ఎండాడలో రైతు బజార్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలను గంటా పరిశీలించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పంచకర్ల సందీప్, చిక్కాల విజయ్ బాబు, శాఖారి శ్రీనివాస్, చెట్టుపల్లి గోపీ, కార్పొరేటర్ లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఈఓగా పిల్లా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఇన్‌చార్జ్ ఏ.ఈ.ఓగా పిల్లా శ్రీనివాసరావు పదోన్నతి పొందారు. ఆయన ఇప్పటి వరకు పలు విభాగాల్లో జూనియర్, సీనియర్ అసిస్టెంట్‌లుగా, సూపరిండెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి శనివారం పదోన్నతి దస్త్రాన్ని పిల్లా శ్రీనివాసరావు కు అందజేసారు. ఈఓ మాపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని కాపాడుకుంటూ బాధ్యతలు నిర్వహిస్తాం అని శ్రీనివాసరావు అన్నారు.

రిటర్నింగ్ వాల్ కూలిన ఘటనపై స్పందించిన సురేష్

విశాలాంధ్ర - మల్కాపురం: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పారిశ్రామిక ప్రార్థన పరిధి కొండవాలు ప్రాంతాలైన 60వ వార్డు జనతాకాలనీలో ఓ రిటర్నింగ్ వాల్ కూలిన ఘటనపై వార్డు కార్పొరేటర్ పివి సురేష్ స్పందించారు. శనివారం విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఆయన పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనలో కొండచరియలు క్రిందనే ఉన్న చర్చిపై పడడంతో చర్చి పూర్తిగా ధ్వంసం కావడంతో పాటుగా కొండ ప్రాంతానికి మంచి నీటి సరఫరా జరిగే పైపులైను కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో త్వరితగతిన మరమ్మతులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టి ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సురేష్ అధికారులను కోరారు. సురేష్ వెంట నాయకులు జివిఎల్ నరేష్, జగ్గ అప్పారావు, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు ఉన్నారు.

పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యమైన కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ భాగస్వామ్యమయ్యారు. ఒక్క రోజు ముందుగానే చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం తాడిచెట్లపాలెం వద్ద పలువురు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పింఛన్ల మొత్తాన్ని అందజేశారు. తాడిచెట్లపాలెం వద్ద జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డీఆర్డీఏ పీడీ శోభారాణి, యూసీడీ పీడీ ఫణిరాం, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

గనిశెట్టికి నివాళులర్పించిన అదీప్ రాజ్

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని చింతగట్ల సర్పంచ్, రాష్ట్ర అయ్యరక బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గనిశెట్టి కనకరాజు తండ్రి గనిశెట్టి సన్నిబాబుకు పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ నివాళులర్పించారు. శనివారం ఉదయం సన్నిబాబు దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు భగవాన్ జయరామ్, ఉప్పిలి కనకరాజు, చిరికీ దేవుడు, కేసుబోయిన త్రినాథ్, నందవరపు అప్పలరాజు, రామారావు, గొంప అప్పారావు ,సంతోష్ తదితరులు ఉన్నారు.

బాక్సింగ్ పోటీలకు ఎంపికైన నీలిమకు నారా లోకేష్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - భీమిలి: అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలు కు సెలెక్ట్ అయి నేపాల్ దేశం న కు వెళ్తున్నా భీమునిపట్నం నియోజకవర్గం టి.నగరపాలెము పంచాయతీ గోల్లలపాలెం గ్రామంనకు చెందిన కోరాడ నాగరాజు కుమార్తె కోరాడ నీలిమకు విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్, విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు వెంటనే స్పందించి తక్షణ సహాయం క్రింద 5000/- రూపాయలు ప్రయాణ ఖర్చులకు సహాయం చేసి, ప్రభుత్వం తరుపున తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు.

ఉద్యాన శాఖాధికారి క్షేత్రస్థాయి పర్యటన

విశాలాంధ్ర - ఆనందపురం: జిల్లా ఉద్యాన శాఖ అధికారి కే.సత్యనారాయణ శనివారం మండలాలు సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా ఆనందపురం, భీమిలి, పద్మనాభం ,మండలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ఉద్యాన పంటలలో అధిక వర్షాల బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తగు యజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. క్షేత్రస్థాయిలో వర్షాలు తగ్గుముఖం పట్టాక బ్లైటాక్స్ కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి వేళ్ళ దగ్గర డ్రెంచింగ్ చేయాలని కాలువ తీసి నీరు నిలవకుండా పొలాల్లో వాళ్ళు జాగ్రత్తలు తీసుకుంటే వ్యవసాయానికి ఇబ్బందులు కలగవని రైతులకు పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారులు, మండల ఉద్యాన శాఖ అధికారి సోనీ, స్వాతి, రైతు సేవా కేంద్ర సిబ్బంది గౌస్, రైతులు శ్రీను, అప్పలరాజు, సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

సెమ్ పరిజ్ఞానంపై గీతంలో వర్క్‌షాప్ ముగింపు



విశాలాంధ్ర - మధురవాడ: స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ (సెమ్) పరిజ్ఞానంపై గీతం ఫ్యాకల్టీ డవలప్ మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ శనివారం ముగిసింది. దేశంలోని ప్రఖ్యాత అణు పరిశోధనా సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు హాజరై అధ్యాపకులకు సెమ్ పరిజ్ఞానం ఆధారంగా నిర్వహించాల్సిన పరిశోధనలు , ప్రాజెక్టులను వివరించారు. గీతంలో నెలకొల్పిన మూర్తి ప్రయోగ శాలలో అధ్యాపకులకు శిక్షణ ఇవ్వడం ఎంతో ఉపకరించిందని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణ, విశిష్ట ప్రొఫెసర్ టాటా, ఎఫ్.డి.పి. విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్.శర్మ హాజరై వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారికి సర్టిఫికేట్‌లు అందజేశారు.

శ్రావణ్ షిప్పింగ్ బాధితులను ఏఐటీయూసీ పరామర్శ

విశాలాంధ్ర - పెదగంట్యాడ: శ్రావణ్ షిప్పింగ్‌లో అస్వస్థతకు గురైన బాధితులను ఏఐటీయూసీ నేతలు పరామర్శించారు. ఎసిటాన్ లైడ్ విషవాయువు పీల్చి అస్వస్థతకు గురైన బాధితులను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, నాయకులు కెంగువ అచ్యుతరావు పరామర్శించారు. శ్రావణ్ షిప్పింగ్‌లో ఎసిటాన్ లైడ్ విషవాయువు కార్మికులు పీల్చి ప్రమాదానికి గురయ్యారని వారిని ప్రథమ చికిత్స కోసం సింహగిరి హాస్పిటల్ తరలించారని, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ కమిషనర్, జిల్లా యంత్రాంగం స్పందించి రాత్రి 2.00 గంటలకు మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కి తరలించారు గాని 20 గంటలు గడుస్తున్నా కంపెనీ యాజమాన్యం ఏ భరోసా ఇవ్వలేదన్నారు. బాధితులు పక్షాన ఏఐటీయూసీ న్యాయం జరిగేవరకు పోరాడుతుందని అన్నారు.

అనుమానంతో భార్యను చంపిన భర్త

విశాలాంధ్ర - పద్మనాభం: భార్యపై అనుమానంతో చిప్పిలి భూలోక కట్టుకున్న భార్యనే హత్య చేసాడు. మృతురాలు చిప్పిలి వెంకటలక్ష్మి (32) తల్లి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త భూలోక తన భార్య వెంకటలక్ష్మి, ఇద్దరు మగ పిల్లలు అఖిల్ (4), అక్షిత్ (2) పద్మనాభం గ్రామంలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి 11:30 గంటల సమయంలో అను మానంతో గొడవ పడి తన కుమార్తె గొంతు నులిమి తన అల్లుడు భూలోక హత్య చేసినట్టు మృతురాలి తల్లి తెలిపింది. చాలా రోజుల నుండి తన కుమార్తెను అనుమానంతో చిత్రహింసలు పెడుతున్నాడని, తన కుమార్తె చాలా రోజుల నుండి తన భర్త వలన నాకు ప్రమాదం పొంచి ఉందని చెప్తున్నట్లు మృతురాలి తల్లి తెలిపింది. తన అల్లుడు చేసిన ఈ దారుణ హత్య వలన ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని బోరున విలపిస్తోంది. పద్మనాభం సిఐ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ వెంకటలక్ష్మి గొంతు నులిమి హత్య చేసిన తర్వాత తనకు తానుగా స్వల్పంగా తన కడుపులో పొడుచుకున్నాడని, భూలోకను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించామని తెలిపారు. మృతురాలి వెంకటలక్ష్మి డెడ్ బాడీని శనివారం ఉదయం పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

ఉక్కు కాంట్రాక్ట్ కార్మికునికి ఘన సన్మానం

విశాలాంధ్ర - పెదగంట్యాడ; విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఏసి మెయింటేనేన్స్ లో 18 సంవత్సరాలు ఒప్పంద కార్మికునిగా పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ పొందిన

అనకాపల్లి ప్రాంతానికి చెందిన ఇల్లపు నూకేశ్వర రావు దంపతులను ఉక్కు ఉద్యోగులు, వారి స్నేహితులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు యేల్లేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 1986 నుండి 88 వరకు కంచరపాలెం పాత ఐటిఐ లో సుమారు 25 మంది ఇన్స్ట్రుమెంటేషన్ ట్రేడ్ లో చదువుకున్నామని 1991 లో వారిలో 20 మంది వరకు స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగాలు పొందరని నుకేశ్వర రావు మాత్రం రెండు సార్లు రిటర్న్ టెస్ట్ పాస్ అయ్యి ఇంటర్వ్యూలో ఫెయిల్ అయ్యాడని, నిర్వాశితుల కోటలో మైంటెనెన్సు వర్కర్‌గా జాయిన్ అయ్యి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ కి ఉత్తమ సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఐటిఐ లో కలిసి చదువుకున్న చంద్ర శేఖర్, ప్రసాద రాజు, యలమంచిలి నాగేశ్వరావు, కె శ్రీనివాస్, కోరిబిల్లి అప్పా రావు, ఉప్పిలి రామకృష్ణ, జె శ్రీనివాస్ చీకటి శ్రీనివాస్, నలమహారాజ్ రెడ్డి, వర్మ తదితరులు 38 సంవత్సరాల స్నేహాన్ని మరచి పోకుండా కోకోవెన్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. దీనిపై పలువురు కార్మికులు స్పందిస్తు స్నేహాన్ని చాటి చెప్పారని ఆనందం వ్యక్తం చేశారు.

అన్నా క్యాంటిన్ పథకానికి మూర్తి యాదవ్ విరాళం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పేదల ఆకలి తీర్చి ఆనందాన్ని పంచే...కూటమి ప్రభుత్వ "అన్నా క్యాంటీన్" పథకానికి జనసేన నేత, 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ విరాళాన్ని అందించారు. నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర మానవ వనరులు, ఐటి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను టిడిపి పార్టీ కార్యాలయంలో కలిసి మూర్తి యాదవ్ తనకు కార్పొరేటర్ గా లభించిన 20 నెలల గౌరవ వేతనం రూ.1.20 లక్షలు డి డి ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మూర్తి యాదవ్ ఔదార్యాన్ని కొనియాడారు. నగరంలోని ఆక్రమం పట్ల మూర్తి యాదవ్ స్పందించిన తీరును ఈ సందర్భంగా అభినందించారు. గతంలో నా సేన నా వంతుగా 20 నెలల గౌరవ వేతనం రూ.1.20 లక్షల చెక్ ను విరాళంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు మూర్తి యాదవ్ అందించారు. జీవీఎంసీ కార్పొరేటర్ గా తాను తన పదవీకాలం ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు తీసుకున్న 40 నెలల గౌరవ వేతనం రెండు లక్షల నలభై వేల రూపాయలు ను జనసేన పార్టీకి, ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న కాంటీన్ ల కు ఉదారంగా విరాళం అందించారు.

విద్యార్థులకు క్రమశిక్షణపై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: విద్యార్థుల్లో జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచడంతో పాటు క్రమశిక్షణను, దేశం గురించి అవగాహనను పెంచాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం జరిగిన ఎకడమిక్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగిస్తూ- విద్యార్థుల జీవన నైపుణ్యాలను పెంచడంపై అధ్యాపకులు దృష్టి పెట్టాలని అన్నారు.

కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆచార్య డి. లలిత భాస్కరి మాట్లాడుతూ- మహిళలకు క్రమశిక్షణ, నైపుణ్యాలు పుట్టుకతోనే ఉంటాయనిబీ ప్రతి అధ్యాపకురాలు విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని అన్నారు.
కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఆచార్య నానాజీ మాట్లాడుతూ- మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను నిరోధించడంపై ప్రతి కళాశాలలో ప్రత్యేక కమిటీ ఉండాలని, చుట్టుపక్కల గ్రామాల్లో మాదకద్రవ్యాల వినియోగం జరగకుండా కళాశాలలు చూడాలని అన్నారు. సమావేశంలో హెచ్.పి. సి.ఎల్. మేనేజర్ శ్రీమతి భారతి, విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆచార్య ఆర్.సుందర రామం, సెయింట్ జోసెఫ్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ, సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా,సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ప్రసంగించారు. సెయింట్ ఆన్స్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా వచ్చిన సందర్భంగా ఈ ఎకడమిక్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి కళాశాల ఎకడమిక్ అడ్మినిస్ట్రేటర్ జయశ్రీ స్వాగతం వలుకగా , రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి వందన సమర్పణ చేశారు.

సీఎస్సార్ ఫండ్‌తో విస్తృత సేవలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: సీఎస్సార్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో జిల్లాలోని విద్య, వైద్య రంగ సేవలను మరింత విస్తృతం చేద్దామని, దీనికి పారిశ్రామికవేత్తలంతా మంచి మనసుతో ముందుకు రావాలని, పూర్తి సహకారం

అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రధానంగా స్థానిక ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిధులను వెచ్చించాలని సూచించారు. ప్రతి పైసాకు లెక్క ఉంటుందని, అంతా పారదర్శకతకు లోబడే జరుగుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని పారిశ్రామికవేత్తలో కలెక్టరేట్ మీటింగు హాలులో శనివారం సాయంత్రం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీఎస్సార్ నిధుల వినియోగం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. జిల్లాలోని స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిధులను వెచ్చించాల్సి ఉందని, ఆ దిశగా జిల్లా యంత్రాంగం తరఫున ప్రణాళికలు రూపొందిస్తామని కలెక్టర్ సమావేశంలో భాగంగా పేర్కొన్నారు. కేజీహెచ్, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, ఘోష, టీబీ, ఈఎన్టీ తదితర ఆసుపత్రుల్లో మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుందామని అభిప్రాయపడ్డారు. కేజీహెచ్లో బర్న్ వార్డును ఆధునికీకరించి సేవలను విస్తృతం చేయలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, పరిశ్రమల శాఖ ఏడీ, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డుపై పొంగి ప్రవహించిన నీరు

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తిలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి. మూడు అడుగుల లోతులో నీరు ప్రవహించడంతో ప్రయాణీకులు, వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. మరోవైపు పెందుర్తి జంక్షన్ లో రోడ్డుకు ఇరువక్కలా ఉన్న డ్రైనేజ్ వ్యవస్థ బాగా లేకపోవడంతో వర్షపు నీరంతా రోడ్డుపైనే ప్రవహించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదికారులు ఇప్పటికైనా స్పందించి బిఆర్టీఎస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న కాలువలను బాగు చేసి సమస్యను పరిష్కరించాలని టిడిపి 96వ వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వర్రావు, తదితరులు విజ్ఞప్తి చేసారు.

సెప్టెంబర్ 8 వరకు అమేజాన్ ఫ్రెష్ సూపర్ వేల్యూ డేస్

విశాలాంధ్ర - విశాఖపట్నం: సెప్టెంబర్ పండగ సీజన్ సందర్భంగా అమేజాన్ ఫ్రెష్ వారి సూపర్ వేల్యూ డేస్ శనివారం నుంచి ప్రారంభిస్తున్నారు. సెప్టెంబర్ 8 వరకు ఇది కొనసాగుతుంది. తాజా పండ్లు, కూరగాయలు, స్నాక్స్, పానియాలు, నిత్యావసరాలు వంటి విస్తృత శ్రేణి ఎంపిక ఉత్పత్తులలో కస్టమర్లు 45 శాతం వరకు తగ్గింపును ఆనందించవచ్చు. టాటా సంపన్, దావత్ రోజానా, పార్లే, ఫార్చ్యూన్ ఆయిల్ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ నుండి ఎంచుకోవచ్చు, ఇంట ముంగిట నేరుగా ఉత్పత్తుల డెలివరీ పొందవచ్చు. గొప్ప డీల్స్ విలువైన ఆఫర్లతో అమేజాన్ ఫ్రెష్ క రిటర్నింగ్ కస్టమర్ అయినా లేదా కొత్త కస్టమర్ అయినా, భారీ ఆదాలతో ప్రతి ఒక్కరు రాబోయే పండగల సీజన్ ను సంబరం చేసుకోవచ్చు. ప్రైమ్ రిపీట్ కస్టమర్లు ఫ్లాట్ రూ. 300 క్యాష్ బాక్ ను పండ్లు మరియు కూరగాయలపై అదనంగా రూ. 50 క్యాష్ బాక్ ను, విస్తృత శ్రేణి ఉత్పత్తులపై 45 శాతం వరకు తగ్గింపును పొందవచ్చని సంస్థ ప్రతినిధి చెప్పారు.

ఎన్ఎస్ఆర్ఐటిలో గ్రాడ్యుయేషన్ సంబరాలు

విశాలాంధ్ర - ఆనందపురం: నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ లో శనివారం ఆటో నెంబర్ బీటెక్ గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్య అతిథులుగా జేఎన్టీయూ విజయనగరం డాక్టర్ డి.రాజ్యలక్ష్మి, సీనియర్ మేనేజర్ సిమెంట్ బెంగళూరు మురళి వుటాడ, టెక్ మహీంద్రా హైదరాబాద్ డెలివరీ హెడ్ మల్లాది నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరై వారు ఎంబీఏ విద్యార్థులకు

గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు అలాగే ఈ యాడాదిలో బిటెక్ గ్రాడ్జేట్లో అత్యుత్తమ ఫలితాలతో చదువును పూర్తి చేసుకున్న మొత్తం 546 మంది ఉద్యోగ అర్హతలు సాధించారని వారిలో అత్యధిక వేతనం 29 లక్షల రూపాయలు నిర్ణయించబడిందని రిక్రూట్మెంట్లో ప్రధాన కంపెనీలు టిసిఎస్, ఐబీఎం, మిరాకిల్ సాఫ్ట్వేర్, తదితర కంపెనీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నడింపల్లి సత్యనారాయణ రాజు, డాక్టర్ నడింపల్లి ప్రసాద్ రాజు, ట్రెజరర్ కనకరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శంభు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు కలుషితంపై తనిఖీ

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: భూగర్భ జలాల్లో పెట్రోల్ ఉత్పత్తులు కలుస్తున్నాయని, బోరు నీరు వినియోగానికి అనుకూలంగా లేవని అందిన ఫిర్యాదు మేరకు అక్కయ్యపాలెం లోని సంఘం ఆఫీస్ వద్ద గల బిపిసిఎల్ పెట్రోల్ బంకు పరిసర ప్రాంతాల్లో అధికారులు పరిశీలించారు. గత కొంతకాలంగా భూగర్భ జలాల్లో బోర్ నీరు పెట్రోల్ వాసన వస్తుందని దాలిరాజు సూపర్ మార్కెట్ వెనుక గల సుగుణాభిరామ అపార్ట్మెంట్ వాసులు, పరిసర ప్రాంతంలో

నివసిస్తున్న వారు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. పెట్రోల్ ,డీజిల్ భూగర్భంలోకి లీక్ అవడంతో వాసన వస్తుందని, వినియోగానికి ఆకాశం లేకపోవడంతో బయటి నుంచి ట్యాంకుల్లో నీరు తెప్పించుకొని వాడుకుంటున్నట్లు వీరు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా వివిధ శాఖల అధికారులు పరిశీలించి ఎక్కడా లీకేజీ లేదని నిర్ధారించినట్టు వీరు తెలిపారు. బోరు నీటిని సేకరించి పరీక్ష నిమిత్తం సంబంధిత ల్యాబ్ కు పంపించినట్టు అధికారులు తెలిపారు.

నేటి నుంచి గ్రాండ్ షాప్సి మేళా పండగ సంబరాలు

విశాలాంధ్ర- విశాఖపట్నం: భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న, అత్యంత విలువైన ప్లాట్ ఫారమ్ ఫ్లిప్ కార్ట్ షాపింగ్ వాతావరణాన్ని గ్రాండ్ షాప్సి మేళాగా ప్రారంభిస్తూ పండుగ సంబరాలకు సన్నద్ధమవుతోంది. సెప్టెంబర్ 1 నుండి 8 వరకునడిచే ఈ అమ్మకం, సాంప్రదాయ భారతీయ వేడుకల సారాన్ని సంగ్రహించి, అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తూ, షాప్సి ప్లాట్ ఫారాన్ని శక్తివంతమైన వర్చువల్ మేళాగా మారుస్తుంది. నాణ్యత, వైవిధ్యాలపై దృష్టి సారించిన గ్రాండ్ షాప్సి మేళా ఈ సంవత్సరంలో అతిపెద్ద షాపింగ్ వేడుకలలో ఒకటిగా అవతరిస్తుందని, వినియోగదారులకు పండుగ సీజన్ కోసం అవసరమైన ప్రతీ వస్తువును సరసమైన ధరలకు అందించే వీలు కల్పిస్తుందని హామీ ఇచ్చారు.

నరకప్రాయంగా మారిన ప్రధాన రహదారి

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం ప్రధాన రహదారి అయినటువంటి సింహాచలం నుండి విజయనగరం వెళ్లే రోడ్డు విస్తరణలో భాగంగా రెడ్డిపల్లి గ్రామం దగ్గర సగం లోనే పనులు చేసి వదిలేసారు. ప్రభుత్వాలు మారినా రోడ్డు పరిస్థితి మారకపోవడం

అభివృద్ధి యొక్క దైనీయస్థితి కనపడుతుంది. ప్రభుత్వాలు మారడమే తప్ప ఈ రోడ్డు పరిస్థితి ఎప్పుడూ మారడం లేదు. ఏమాత్రమైనా వర్షం పడినప్పుడు ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనాలు ఎక్కడ ఎంత లోతు గుంతలు ఉన్నాయో తెలియక గుంతల్లోని వాహనాలు ఇరుక్కుపోవడం జరుగుతుంది. చాలాసార్లు వాహనాలు ప్రమాదాలు కూడా జరిగినాయి. అయినా సరే అధికారుల్లో ఇసుమంతైనా చలనం రాకపోవడం వారి అలసత్వానికి నిదర్శనం, ఇక ప్రజా ప్రతినిధులు అయితే సరే సరే అదే రోడ్డు గుండా ఎన్ని సార్లు ప్రయాణం చేసినా ఇసుమంతైన పట్టించుకోరు. కారణాలు ఏమైనాప్పటికీ ఏళ్లు గడుస్తున్నా రోడ్డు అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. ఈ రోడ్డు గుండా గర్భిణీ స్త్రీలు, రోగులు ప్రయాణించినట్లయితే మార్గమధ్యంలోనే నరకం అనుభవించాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు పట్టించుకుంటారని స్థానికులు మరియు ప్రయాణికులు దీనస్థితితో ఎదురుచూస్తున్నారు.

వాడవాడలా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర- గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92 వార్డు పద్మనాభ నగర్ లో సెప్టెంబర్ నెల సామాజిక పింఛన్లను ఇంటింటికి వెళ్లి

అందజేశారు. ఈ సందర్భంగా నందవరపు సోములు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో వెయ్యి రూపాయలు పెంచుతామని ఇచ్చిన హామీ నెరవేర్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి 4,000 ఇస్తున్నామని, అలాగే దివ్యాంగుల పింఛన్ గతంలో 3,000 అయితే వారికి మరో మూడు వేలు కలిపి 6,000 రూపాయలు ఒకేసారి ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం స్టాఫ్ శివలక్ష్మి ,ఆశ వర్కర్ ఎస్. వరలక్ష్మి సిబ్బందితోపాటు స్థానిక నాయకులు కంపర అప్పారావు, కట్టా పెంటయ్య, అమర విన్ని నాగమణి ,కూసు స్వప్న, కూసుకాసులమ్మ కంచి పాటి నాగరాజు, కంపర నర్సింగరావు, కంచిపాటి వెంకటరమణ, మొదలగు వారు పాల్గొన్నారు.

భీమిలి: ఒకటవ తారీకు ఆదివారం కావడంతో ముందురోజే అవ్వాతాతలకు సామాజిక ఫింఛన్లు ఇవ్వాలని అధికార యంత్రాంగాన్ని

ఆదేశించడం తక్షణమే తుచ తప్పకుండా అమలుచేయడం ఇదీ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పేదలపై ఉండే ప్రేమకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశంతో శనివారం భీమిలి జోన్ 3వ వార్డులో పంపిణీ చేసిన సామాజిక ఫించన్ల కార్యక్రమంలో పలు గ్రామాల్లో గంటా నూకరాజు పాల్గొని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంత లోటు బడ్జెట్ ఉన్నా ఫించన్ల మీదే ఆదారపడి జీవిస్తున్న లబ్ధిదారులకు చిన్న ఇబ్బంది కూడా రాకూడదనే మంచి స్వభావంతో అడుగులు వేసే నాయకుడు చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి నర్సింగరావు, అల్లిపిల్లి గురువులు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వినూత్నంగా చేపట్టిన కార్యక్రమాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకటి పెన్షన్‌దారులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో అందే విధంగా కూటమి ప్రభుత్వం పలు ఏర్పాట్లు చేసింది. సెప్టెంబర్ 1 ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్దారులకు రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లు అందించింది అందులో భాగంగా అనందపురం మండలంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ ప్రెసిడెంట్

తమ్మిన అప్పలరాజు, ఉపాధ్యక్షులు తాడివాడ శివకృష్ణ, గొట్టి పల్లి పంచాయతీ వార్డు మెంబర్, తాడివాడ ప్రశాంత్ కుమార్ వీఆర్వో సుమిత్రా దేవి పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల ఒకటవ తేదీన ఇస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఈ నెల ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే అనగా ఈ రోజే సచివాలయం సిబ్బంది ద్వారా ఉదయం 5:00 గంటల నుండే లబ్ధిదారులకు ఇంటి వద్దే అందించారు. వార్డులోని పలు ప్రాంతాల్లో జరిగిన ఈ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి వెంకట రమణా రెడ్డి భాగస్వాములు అయ్యారు. ఈ

కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, ఇతర నాయకులు ముద్దార్తి సాంబ శివ రావు ,ములకలపల్లి పెంటయ్య, పులి శ్రీరామ రెడ్డి, బస అప్పల రెడ్డి,పెంటయ్య, రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

పీఎం పాలెం: 5వ వార్డ్‌లో గల పలు ప్రాంతాలలో ఉదయం 6 గంటల నుండి పించనీల పంపిణీ కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పింఛనీల పంపిణీ కార్యక్రమం సచివాలయ కార్యదర్శులు

ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరిగిందని, రేపు ఒకటో తేదీ ఆదివారం అవడం వలన ఒకరోజు ముందుగానే పించిని లు ఇవ్వడం ద్వారా లబ్ధిదారులు అందరూ చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని, ఇది ప్రజా ప్రభుత్వామని కేవలం ప్రజలకు సేవ చేయడానికి కంకణం కట్టుకున్న ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాబోయే 24 గంటల్లో 10 రాష్ట్రాలకు అస్నా తుఫాన్ ఎఫెక్ట్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సముద్రంలో ఏర్పడిన అస్నా తుఫాన్ గంటకు 13-15 కి.మీ.ల వేగంతో పశ్చిమ దిశగా దూసుకొస్తున్నట్లు కేంద్ర వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే 24 గంటల్లో ఈ తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. దీని ఎఫెక్ట్ 10 రాష్ట్రాలకు విస్తరించే అవకాశ మున్నట్లు పేర్కొంది.

Visakhapatnam District Rainfall

Date: 31.08.2024 — Rainfall (in

Sl.No.	Mandal	Today Rainfall
1	MULAGADA	57.2
2	PEDAGANTYADA	56.4
3	MAHARANIPETA	42.6
4	GAJUWAKA	40.6
5	BHEEMUNIPATNAM	38.2
6	VISAKHAPATNAM(R)	36.4
7	SEETHAMMADARA	35.0
8	GOPALAPATNAM	27.6
9	PENDURTHI	22.6
10	PADMANABHAM	17.8
11	ANANDAPURAM	9.4
District Total		383.8

కోస్తాంధ్ర, తూర్పు తెలంగాణాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అలాగే రాయలసీమ, కర్ణాటక, దక్షిణ ఛత్తీస్‌గఢ్, ఉత్తర ఒడిశా, దక్షిణ విదర్భ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. గత మూడు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. తెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు శనివారం పాఠశాలలో కూడా సెలవులు ప్రకటించారు. కొండవాలు ప్రాంతాల్లో నివాస ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. విశాఖ నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయాయి. గడ్డలు కాలువలు పొంగిపొర్లుతున్నాయి.

వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి..

టెలీకాన్ఫరెన్స్‌లో ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్

గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, తక్షణ చర్యలు చేపట్టే విధంగా అందరూ సంసిద్ధంగా ఉండాలని సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, విద్యుత్, జీవీఎంసీ, ఆర్ %డ% బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యల్లో ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరాన్ని

గుర్తించి తగిన సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. డ్రెయిన్లు సరిగ్గా ఉన్నాయా లేదా మురుగు నీటి కాలువల పరిస్థితిని సమీక్షించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెత్తాచెదారం పేరుకుపోకుండా వర్షపు నీరు నిలిచిపోకుండా చూసుకోవాలన్నారు. ఇరుకైన ప్రాంతాల్లో, పాత భవనాల్లో నివసించే వారిని అప్రమత్తం చేయాలన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్...

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

విద్యుత్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది కంట్రోల్ రూమ్ లో మూడు షిఫ్ట్ లలో సేవలందిస్తారని పేర్కొన్నారు. ప్రజలకు సమాచారం అందిస్తారని, ఏమైనా సమస్య ఉంటే సహాయక చర్యలకు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తారని వివరించారు. ప్రజల సౌకర్యార్థం ఫోన్ నెం.0891 - 2590100, 0891 - 2590102లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.

ఫించన్లను పంపిణీ చేసిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జివిఎంసి 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని పితాని దెబ్బ, బంగారమ్మ దేవాలయం సమీపంలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు తదితర అర్హులైన వారికి జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక పింఛన్లను శనివారం స్వయంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో ఉన్న వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి గ్రస్తులకు ఎన్.టి.ఆర్ భరోసా సామాజిక పింఛన్లు ఎంతో ఉపయోగ పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రతినెల 1వ తేదీన క్రమం తప్పకుండా ప్రభుత్వం సామాజిక పింఛన్లు అందిస్తుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం ప్రభుత్వ సాధారణ సెలవు అయినందున ముందు రోజునే ఆగస్టు 31వ తేదీన పింఛన్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. పితాని దిబ్బ ప్రాంతంలోని వితంతువులైన షేక్ మదీనా బీబీ, షేక్ రుకియా, సిహెచ్ ఉమాదేవి లకు, మానసిక

వికలాంగురాలైన కె.శ్రావణి కుమారి కి కమిషనర్ స్వయంగా పింఛలను పంపిణీ చేశారు. ఈ పింఛను పంపిణీ కార్యక్రమంలో 4వ జోనల్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, ఏపీడి పుణ్యవతి, ఉప కార్యనిర్వహక ఇంజనీరు ప్రసాద్, టిపిఓ వినియప్రసాద్, పలువురు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వరద సహాయక చర్యల్లో పాల్గొనండి

వైసీపీ కార్యకర్తలకు ఎమ్మెల్సీ బొత్స పిలుపు

విశాలాంధ్ర - విశాఖపట్నం: రాష్ట్రంలో అధిక వర్షాలు కురుస్తున్న ప్రాంతాలలో వైసీపీ కార్యకర్తలు సహాయక చర్యలలో పాల్గొనాలని పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని, కావున ప్రతీ కార్యకర్త తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూడాలని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లాసన్స్ బే కాలనీలో గల పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎడతెరుపు లేకుండా వర్షాలు కురిస్తున్నాయని ఆయా ప్రాంత ప్రజలకు ప్రతీ కార్యకర్త అందుబాటులో ఉండి బాధితులకు అండగా ఉండాలని కోరారు. గత ఐదు రోజుల నుంచి రాష్ట్రంలో ప్రమాదాలను చూస్తున్నామని, త్వరలో ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న సంఘటనలు పై రాష్ట్ర ప్రభుత్వంకు లేఖ రాస్తానని తెలియజేశారు. ఎసెన్సియా పరిశ్రమ ప్రమాద బాధితులకు వైసీపీ తరుపున ఆర్థిక సహాయం ప్రకటించామని, చనిపోయిన వారికి ఐదు లక్షలు, గాయాలు అయినవారికి ఒక లక్ష ఇస్తున్నామని, బాధితులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారని, నేటి నుండి బాధితులకు ఆర్థిక సహాయం అందించడం ప్రారంభించమని అన్నారు. ఇటీవల విద్యార్థులు ఎక్కువుగా ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురవుతున్నారని, పర్యవేక్షణ లేకపోవడం

వలన ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు. ఫుడ్ పాయిజన్ సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా గుడ్లవెల్లూరు కళాశాలలోని బాత్ రూమ్ లో కెమెరాలు పెట్టిన సంఘటన దారుణమని, ఘటన పై విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు మరల వునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బొత్స కోరారు. విద్య మీద ఖర్చు పెట్టె డబ్బులు దేశ భవిష్యత్ కు పెట్టుబడని బొత్స వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ వైసీపీ నగర అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.